# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.26.12.2017.**

## బ్యాగ్‌లు మరియు పర్సుల్లో నగదు, బంగారం దొంగిలించే నేరస్తుడు అరెస్ట్

***అతని వద్దనుండి సుమారు రూ. 3 లక్షల చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.26.12.17న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు బ్యాగుల్లో నగదు పర్సులను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, రూ.3 లక్షల విలువ చేసే 98 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ, కంసాలిపేట, నైజాం గేటుకు చెందిన బి.శివకుమార్ అలియాస్ శివ (27) గతంలో కొంతకాలం టీ దుకాణంలోను మరయు టైలరింగ్ పనిచేవాడు. వచ్చే ఆదాయం కుటుంభ అవసరాలకు, ఇతని ఖర్చులకు చాలకపోవడంతో దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. నిందితుడు బస్‌లు మరియు ఆటోల్లో ప్రయాణిస్తూ ప్రయాణీకులు ఏమరుపాటుగా ఉండే సమయాన్ని ఆసరాగా తీసుకుని వారి వద్ద ఉండే బ్యాగులు మరియు చిన్న పర్సుల జిప్‌లను అలికిడి లేకుండా చాకచక్యంగా తీసి, అందులో ఉండే నగదు మరియు నగలను దొంగిలించి, బాధితులు తేరుకునేలోపుగా అక్కడి నుండి జారుకుంటాడు.

నిందితుడు బస్సుల్లో మరియు ఆటోల్లో సాధరణ ప్రయాణీకుల్లా ప్రయాణిస్తూ, తోటి ప్రయాణీకుల బ్యాగుల్లో నగదు పర్సులను చాకచక్యంగా దొంగిలించి అక్కడి నుండి జారుకుంటాడు. ఈ విధంగా **సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, ఉయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 8 నేరాలకు పాల్పడ్డాడు.**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.26.12.17న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతన్న నిందితుడుని అరెస్ట్ చేసి, రూ.3 లక్షల విలువ చేసే 98 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--